క్లుప్తంగా

విద్యుత్ శాఖలో అవినీతి రహిత సేవలు


మాట్లాడుతున్న అనురాధ

మధిర: విద్యుత్ శాఖలో అవినీతి రహిత సేవలు అందజేస్తున్నట్లు విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం.అనురాధ అన్నారు. మంగళ వారం మధిర సబ్ డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే తక్షణం ఫీడర్ పరిధిలోని సబ్‌స్టేషన్ లేదా లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్‌లను సంప్రదించి తక్షణమే పునరుద్ధరించుకోవాలని కోరారు. నూతన కనెక్షన్ల మంజూరు, ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు వేసి లైన్లు ఏర్పాటు చేసేటప్పుడు, మీటర్ల స్థానంలో సిబ్బందికి గాని, ప్రైవేటు వ్యక్తులకు గాని ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా వసూళ్లకు పాల్పడితే మధిర ఏడీఈ 9440811533, మధిర టౌన్ సెక్షన్ ఏఈ 9440811552, మధిర రూరల్ సెక్షన్ ఏఈ 9491058652, ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ 9440814144, మామునూరు సెక్షన్ ఏఈ 9440628592 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

రేషన్ షాపు ప్రారంభం

కల్లూరు: కల్లూరు పట్టణం పుల్లయ్యబంజర్ రోడ్డులో మహిళా మండలి ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్‌షాపును రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రేషన్ షాపుల లబ్ధిదారుల సౌకర్యార్థం డీలర్ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఇస్మాయిల్, కమ్లి, నరసింహారావు, అఫ్రోజ్, జమలయ్య, ఉబ్బన ప్రభాకర్, ఉబ్బన జ్యోతి, ఇషాక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ



సత్తుపల్లిరూరల్: బ్యాగులు పంపిణీ..

పెనుబల్లి : అభయా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కల్లూరు మదర్ థెరిస్సా ఫౌండేషన్ గిఫ్ట్ చిల్డ్రన్ హోం, ఓల్డేజ్ హోంలోని అనాథ బాలికలకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు రామారావు తెలిపారు. క్లబ్ బాధ్యులు సాంబిరెడ్డి, చలమాల నరసింహారావు, రాజేశ్వరరావు, శరణాలయం నిర్వాహకులు వేము బాబురావు, మేరీ, రాణి, మౌనిక సుకుమార్, విజయ్, అదాస్ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని తుంబూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి మంగళవారం స్కూల్ బ్యాగ్‌లు వితరణగా పంపిణీ చేశారు. సర్పంచ్ మొదుగు నీలిమ, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయంలో ఆకుపూజ

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామంలో మంగళవారం శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో అర్చకులు కాశావఝుల భానుప్రకాష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పంచామృతాలతో అభిషేకం, ఒక లక్ష వెయి నూట పదహారు తమలపాకులతో ఆకు పూజ శాస్త్రోక్తంగా గుర్రాల చంద్రశేఖర్ రెడ్డి దంపతులు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. పురోహితులు సత్యనారాయణశాస్త్రి తదితరులున్నారు.

ప్రణాళికలతో ముందుకుసాగాలి


హియర్ వాయిస్ దిశ క్యాంపులో..

వైరారూరల్: విద్యార్థినులు భవిష్యత్ ప్రణాళికలు రచించుకుని ముందుకుసాగాలని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్రమ్మ సూచించారు. మండలంలోని ముసలిమడుగు ఎస్టీ గురుకులంలో మంగళవారం నిర్వహించిన హియర్ వాయిస్ దిశ క్యాంప్‌లో ఆమె మాట్లాడారు. ఆక్టివిటీ బేసిడ్ క్యాంపులో గిరిజన సంక్షేమ పాఠశాల తరపున 225 మంది విద్యార్థినులు శిక్షణ పొందను న్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్. మేరీ, ఎస్. రమాదేవి, నవీన, శిరీష, బి. వినోద్, పి. కవిత, పి. సరిత పాల్గొన్నారు.

వరద ముప్పు తప్పింది!

- తీరిన కేజీబీవీ విద్యార్థినుల ఇక్కట్లు
- వరద నీరు చేరుతుండడంతో స్పందించిన ఎస్సై
- మొరం పోయించడంతో అందుబాటులోకి వచ్చిన ఆటస్థలం


పాఠశాల ఆవరణలోని వరద నీటిలో విద్యార్థినుల ఇక్కట్లు (ఫైల్)


కారేపల్లి కేజీబీవీలో మొరం పోసి చదును చేయిస్తున్న దృశ్యం

కారేపల్లి: వరద ముప్పు కోరల్లోంచి కారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బయట పడింది. ఒకప్పుడు వర్షాకాలం వస్తుందంటేనే విద్యార్థినులు బిక్కుబిక్కుమంటూ గడిపేవారు. చిన్నపాటి వర్షం వస్తే చాలు ఆవరణతో పాటు తరగతి గదుల్లోకి మోకాళ్ల లోతు వరద నీరు చేరి నడవడానికి వీలు లేకుండాపోయేది. అంతేకాక పాములు, తేళ్ల భయంతో ఆందోళన చెందేవారు. ఈ విషయమై 'సాక్షి'లో వచ్చిన వరుస కథనాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య వినతితో ఎస్సై పుష్పాల రామారావు స్పందించి మొరం పోయించి చదును చేయించారు. దీంతో ఇప్పుడు వరద బాధ తప్పడమే కాక విద్యార్థినులకు విశాలమైన ఆటస్థలం అందుబాటులోకి వచ్చింది.

పక్కనే మద్దులవాగు..

కారేపల్లిలో కస్తూర్బాగాంధీ విద్యాలయం పక్కనే మద్దులవాగు ఉంటుంది. పాఠశాలను లోతట్టు ప్రాంతంలో నిర్మించడంతో వర్షాకాలంలో వాగు ఉప్పొంగి ప్రవహిస్తే పాఠశాల ఆవరణలోకి వరద నీరు చేరేది. దీంతో వరద నీటిలో విష పురుగులు కొట్టుకొచ్చి విద్యార్థినులకు ప్రాణసంకటంగా మారేది. ఈ క్రమంలో విద్యార్థినులను కారేపల్లిలోని హైస్కూల్‌కు తరలించేవారు. అయితే, బాలికల ఇక్కట్లపై 'సాక్షి'లో కథనాలు రావడంతో కేజీబీవీ స్పెషల్ ఫీసర్ ఝాన్సీ సౌజన్య ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన సింగరేణి యాజమాన్యం, స్థానిక ట్రాక్టర్ అసోసియేషన్ బాధ్యులతో చర్చించి సుమారు వెయ్యి టక్కుల మొరాన్ని తెప్పించారు. ఈ మొరాన్ని కేజీబీవీ ఆవరణలో పోయించి చదును చేయించగా ఏటా విద్యార్థినులు పడే బాధలు తప్పాయి. వరద ముప్పు తొలగిపోవడమే కాక విద్యార్థినులకు విశాలమైన క్రీడా ప్రాంగణం అందుబాటులోకి రాగా... ఎస్సై రామారావు కృషిని అందరూ అభినందిస్తున్నారు.

నీరు వస్తే భయం వేసేది...



వర్షాకాలంలో స్కూల్‌లోకి వరద నీరు వచ్చినప్పుడు భయమేసేది. పాములు, తేళ్లు వరదలో కొట్టుకొచ్చేవి. మోకాళ్లలోతు వరదనీటిలో నడిచేవాళ్లం. ఎస్ఐ సార్ మా బాధలు విని మొరం పోయించారు. దీంతో వరద ముప్పు తప్పడమే కాక ఆట స్థలంగా అనువుగా ఉంది.

– బండారి సౌజన్య, 9వ తరగతి, కేజీబీవీ

వరదపోటు తప్పించాలని..



వరదపోటుతో విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని స్పెషల్ ఫీసర్ ఝాన్సీసౌజన్య నా దృష్టికి తీసుకొచ్చారు. బడి మానేసిన బాలికల్లో వెలుగులు నింపుతున్న కేజీబీవీ ఆవరణకు సింగరేణి యాజమాన్యం, ట్రాక్టర్ అసోసియేషన్ నాయకుల సహకారంతో మొరం తోలించాం.

– పుష్పాల రామారావు, ఎస్సై, కారేపల్లి

త్వరలో కమ్యూనిటీహాల్‌కు శంకుస్థాపన


మంజూరుపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి: సత్తుపల్లిలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య మండల శాఖ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తామని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఈ మేరకు కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు పత్రాన్ని మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొడిమెల అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఊట్కూరు వినోదరావు, ఎంఎస్ఆర్ శర్మ, తేరాల వాణి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమా, కమిషనర్ కె.సుజాత, మాదిరాజు పుల్లారావు, మల్లికార్జున్ రావు పాల్గొన్నారు. అదే విధంగా సిద్దారం రోడ్డులో రూ.3 కోట్లతో నిర్మిస్తున్న సీసీ, డ్రైయినేజీ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించగా టౌన్ అధ్యక్షుడు ఎస్‌కె.రఫీ, కార్యదర్శి అంకమరాజు, ఆత్మచైర్మన్ వనమా వాసు, అమరవరపు కృష్ణారావు, చల్లగుళ్ల నర్సింహారావు, అబ్దుల్లా పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాములునాయక్

కొణిజర్ల: కాంగ్రెస్ పార్టీలో గల నాయకుల నాయకత్వంపై నమ్మకం లేకనే పార్టీలో ఉండలేమంటూ కార్యకర్తలు ఆ పార్టీని వీడి ప్రజల పార్టీ బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. మండలంలోని తుమ్మలపల్లి పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటిక సత్యావతి, ఉప్పతల నరసింహారావు, సముద్రాల వెంకటేశ్వర్లు, వినుకొండ రామారావు నేతృత్వంలో పలు కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు రాకముందే వారు గెలిచినట్లు ఊహించుకుని సీఎం పదవి కోసం కొట్లాడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు యంట్ర ప్రగడ చిరంజీవి, ఏలూరి శ్రీనివాసరావు, నాయకులు బోడపోతుల బాబు, దొడ్డపిన్ని రామారావు, బండారు కృష్ణయ్య, తాళ్లూరి చిన్న పుల్లయ్య, మోహనరావు, బాబూలాల్, నరసింహానాయక్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవాబ్ జంగ్ బహదూర్‌కు నివాళి


వైరా: మీర్ అలీ నవాబ్ జంగ్ బహదూర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వైరా: వైరా రిజర్వాయర్ రూపకర్త మీర్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతి వేడుకలను మంగళవారం వైరాలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ... వైరా రిజర్వాయర్ సుమారు 20 వేల ఎకరాలకు సాగునీరు, 18 మండలాలకు తాగునీరందిస్తుందన్నారు. గొప్ప చరిత్ర కలిగిన జంగ్ బహదూర్‌ను కనీసం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెంపాటి వీరభద్రరావు, తోట నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి

బోనకల్: రాష్ట్రంలో సమగ్ర పంటలబీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో రైతుసంఘం మండల కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ధరణీ పోర్టల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లక్ష రూపాయిల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కొమ్మినేని నాగేశ్వరరావు, మాదినేని రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు, తుళ్లూరి రమేష్, కిలారు సురేష్, దొండపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని ముదిగొండలోని తహసీల్ ఎదుట రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శిరీషకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి కోలేటి ఉపేందర్, కందుల భాస్కర్‌రావు, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్‌ఎంపీపీ మంకెన దామోదర్, ఎంపీటీసీ కోలేటి అరుణ, కందిమళ్ల తిరుపతి, పయ్యావుల పుల్లయ్య, సామినేని రామయ్య, మందరపు వెంకయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం


ప్రచారం నిర్వహిస్తున్న కొండూరి సుధాకర్


తల్లాడ: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే పలు సంక్షేమ పథకాలతో కూడిన మేనిఫెస్టోను అమలు చేస్తుందని సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరి సుధాకర్ అన్నారు. తల్లాడ మండలం మిట్టపల్లి, అన్నారుగూడెం గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4 వేలు పెన్షన్, రైతుబంధు రూ.12 వేలు ఎకరానికి, 18 ఏళ్లు నిండిన యువతులకు ఎలక్ట్రిక్ స్కూటీ, ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు వంటి సంక్షేమ పథకాలను అందించనున్నట్లు తెలిపారు.

బైబిళ్లు పంపిణీ


పంపిణీ చేస్తున్న దయానంద్

సత్తుపల్లిటౌన్: అందరు సుభిక్షంగా ఉండేలా ప్రార్థించాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. సత్తుపల్లిలోని ఎన్టీఆర్ నగర్ క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ ఆధ్వర్యాన మంగళవారం క్రైస్తవులకు ఉచితంగా బైబిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసుదాసు, దొడ్డా శ్రీనివాసరావు, శ్యామ్‌సన్, బలుసుపాటి ధను, వాళ్ల విజయ్‌కుమార్, బి.వరప్రసాద్, జాన్‌మార్క్, ఎన్.జార్జ్, హెచ్.ఏసుపాదం, రవికిరణ్, జి.సుధాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడికి నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

చింతకాని: మండల పరిధిలోని వందనం గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు బాల నాగేందర్‌రెడ్డి సోమవారం మృతిచెందగా పార్టీ నాయకులు మంగళవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరావు, నాయకులు ఏసు, శ్రీరాములు, రవి, మండల కార్యదర్శి మల్లికార్జున్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, టీడీపీ మండలాధ్యక్షుడు నున్నా తాజుద్దీన్, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతురావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మంకెన రమేష్ తదితరులు ఉన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం


నివేదిక చదువుతున్న ట్రాన్స్‌కో ఏఈ సురేష్

కొణిజర్ల: కొణిజర్ల మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మొక్కుబడిగా నిర్వహించారు. 15 మంది ఎంపీటీసీ సభ్యులకు గాను 8 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. సర్పంచ్‌ల్లో ఒక్కరిద్దరు మాత్రమే వచ్చి కనపడి వెళ్లి పోయారు. ఇక అధికారులు అయితే మూడు నెలలకోకసారి జరిగే సమావేశానికి కూడా పూర్తి స్థాయిలో సన్నద్ధమై రావడం లేదని ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. మొక్కుబడిగా నివేదికలు చదివి అత్యవసరమైన పని ఉన్నవాళ్లలా సమావేశ మందిరాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. ఎంపీపీ గోసు మధు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీడీఓ ఆర్.రమాదేవి, ఎంపీఓ పి.ప్రభాకర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణ దినోత్సవం

మధిర: చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పృథ్వీ నాయక్ తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పారామెడికల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. హరిజనవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, డ్వాక్రా, ఆశ కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది, జానపద కళాకారుడు లంకా కొండయ్య బృందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించి జానపద గీతాలు ఆలపించారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ఎర్రుపాలెం: మండలంలోని సఖినవీడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎంపీపీ దేవరకొండ శిరీష, మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యరమల విజయ్‌భాస్కర్‌రెడ్డి, చెన్నంరాజు పురుషోత్తంరాజు, ఎంపీటీసీలు సూరానేని రామకోటేశ్వరరావు, సగ్గుర్తి కిశోర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పంబి సాంబశివరావు, మాజీ సర్పంచ్ కామిశెట్టి పవన్‌కుమార్, నాయకులు కొండెపాటి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌కు మద్దతు


మాట్లాడుతున్న ప్రభాకర్

మధిర: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌కు డీవైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ అన్నారు. మధిర పట్టణంలోని బోడెపూడి భవన్‌లో మంగళవారం జరిగిన డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేయలేదన్నారు. ఈ సమావేశంలో టౌన్ కార్యదర్శి దోర్నాల విజయ్, కళ్యాణ్, గోపి, మస్తాన్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి


వైరా: నిల్వ నీటిని పారబోస్తున్న సిబ్బంది


ఎర్రుపాలెంలో..

వైరా: ప్రతీ ఒక్కరు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో మంగళవారం డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి తొట్లు, ఖాళీ టైర్లు, కొబ్బరి బొండాలు తదితర వాటిలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీ నాగమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లో బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మీనవోలు గ్రామంలో జరిగిన డ్రైడే కార్యక్రమాన్ని పీహెచ్‌సీ డాక్టర్ వీరబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ, పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ సమీర, ఏఎన్ఎం సుగుణ, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, అంగన్ వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికావు

వైరారూరల్: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రద్దు చేసి మూడుగంటలు సరిపోతుందని అన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికావని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని ఖానాపురంలో మంగళవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతులకు అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని కొనియాడారు. ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, ఎంపీపీ వేల్పుల పావని, వెంకటేశ్వరరావు, షేక్ లాల్‌మహ్మద్, యర్రమల రవీందర్‌రెడ్డి, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: ఏన్కూరులో బీఆర్ఎస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండలాధ్యక్షుడు సురేష్, రైతుబంధు సమితి కన్వీనర్ మేడా ధర్మారావు, భూక్యా ధర్మ, వీరభద్రం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని పలు గ్రామాలలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు.

అందని సంక్షేమఫలాలు


మాట్లాడుతున్న రాంబాబు

కల్లూరురూరల్: తెలంగాణలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడం లేదని దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు అన్నారు. మంగళవారం కల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం, దళితబంధుతో పాటు బీసీ రుణాల పంపిణీలో లబ్ధిదారులు మోసానికి గురయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 15 అసెంబ్లీ, ఖమ్మం, మహబూబాద్ పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిగపోగు ధర్మరాజు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె


మధిర: దీక్ష చేపట్టిన భోజన కార్మికులు

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా ర్యాలీలుగా తరలివచ్చి అధికారులకు వినతిపత్రాలు అందజేసి సమ్మెలో కూర్చున్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


పెనుబల్లిలో..


ఏన్కూరులో..

ఘనంగా సీత్లా వేడుకలు..

ఏన్కూరు/ కారేపల్లి: మండల పరిధిలోని వివిధ గ్రామాలు, తండాల్లో సీత్లా పండుగను గిరిజనులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో బోనమెత్తి ఊరేగింపుగా అమ్మవార్ల వద్దకు చేరుకున్నారు. సీత్లా, భవానీలకు పూజలు చేసి బోనం సమర్పించారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. పాయసం పోసి దానిపై నుంచి పశువులను దాటించారు. ఈ మేరకు పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది.


కారేపల్లి: నైవేద్యం సమర్పిస్తున్న గిరిజనులు


ఏన్కూరులో..